## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎస్.వి.భట్

## డబ్ల్యు.పి.నెంబరు.82/2015

**ఉత్తర్వు:**

పిటిషనరు యొక్క విద్యావంతులైన న్యాయవాది శ్రీ .సి.రామ చంద్ర రాజు , మరియు శ్రీ టి.ఎస్.వెంకటరమణ, ప్రతివాది తరపు న్యాయవాది వాదనలు వినినాము.

తేది.12-12-2014 గల నెంబరు .సి/సి/300/విపిఎస్/ఎస్.సి. టెండర్ నోటీసు పిటిషనరుకు కేటాయింపు పత్రము పంపుటకు జాప్యము చేయుచున్న ప్రతివాది చర్యను షరతులకు వ్యతిరేకంగా మరియు అన్యాయ పూరితము గాను , ప్రకటించుట ద్వారా , పిటిషనరు యొక్క టెండరు అనుమతి ప్రకారం, సికింద్రాబాద్ రైల్వే స్టేషను వద్ద , ప్రీమియర్ పార్కింగ్ స్టాండు అనబడు వాహనముల నిలుపుదల స్థలం నడుపుటకు కాంట్రాక్టు కొరకు కేటాయింపు ఉత్తరం పంపుట కొరకు ప్రతివాదిని ఆదేశించుటకు, పిటిషనరు మాండమాస్ రిట్ కోరినారు.

సంక్షిప్తంగా, ధృడంగా చెప్పబడిన అంశములు ఏమనగా , టెండరు నోటీసులో పేర్కొన్న ప్రాంతములలో, తాత్కాలికంగా, మూడు నెలల కొరకు లేక తాజా టెండర్ల ప్రక్రియ ముగింపు వరకు , ఏది ముందైతే అను పద్ధతిపై , తేది.12-12-2014 న, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద నిలుపు స్థలం (ప్రీమియర్ పార్కింగ్ స్టాండు) నడుపుటకు, ప్రతివాది టెండరు నోటీసు జారీ చేసెను. ప్రీమియర్ పార్కింగ్ స్టాండు, మూడు నెలలు కాలము నడుపు నిమిత్తం , రూ.15,30,009/-ల మొత్తమును వేలం పాట విలువగా పిటిషనరు ప్రతిపాదించెను . రూ.13,42,361/-లు రిజర్వు ధరగా నిర్ణయించబడినది.ప్రతివాది ద్వారా తేది .19-12-2014న టెండర్లు తెరవబడెను . అదే రోజున పిటిషనరు యొక్క టెండరు ను ప్రతివాది అంగీకరించేననుది , పిటిషనరు యొక్క నిశ్చితమైన కేసు . టెండరు ను ఆమోదించినప్పటికీ , రెండు వారములు గడిచినప్పటికి , ప్రతివాది కేటాయింపు లేఖను

పంపలేదు. పిటిషనరు, వ్యక్తిగతంగా ప్రతివాదిని కల్సినట్లు గానూ మరియు ఏది ఒక కారణముపై , కేటాయింపు లేటరు జారీ చేయుటలో వాయిదా వేయుచున్నారని క్లెయిమ్ చేసెను . ప్రస్తుత కేసులో , ఆమోదించిన తేది నుండి రెండు రోజులులోగా కేటాయింపు లెటర్ జారీ చేయవల్సిన సాధారణ పద్దతి నుండి ప్రతివాది దారితప్పుచున్నాడు .కేటాయింపు లేఖ ను జారీ చేయుటలో అ సంధిగ్ధత , పైన పేర్కొన్న ఉపశమనము కొరకు , ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయుట ద్వారా , ఈ కోర్టుకు వచ్చుటకు పిటిషనరు ను ఒత్తిడి చేసెను.

లైసెన్సు ఫీజు నిమిత్తం , పిటిషనరు యొక్క టెండరు రూ .15,30,009/- ప్రతివాది ఆమోదించెననియు మరియు కేటాయింపు లేటరు జారీ చేయకుండుట , న్యాయవిరుద్ధము టెండరు షరతులకు విరుద్ధము మరియు రాజ్యంగా విరుద్ధము, అనునది, భావము మరియు సారాంశము అనునది పిటిషనరు యొక్క కేసు.

ప్రతివాదిచే పిటిషనరు యొక్క ఆరోపిత టెండరు ఆమోదం కారణంగా, ఎటువంటి ఉపశమనము ఇచ్చుటకు ప్రతివాది వ్యతిరేకించెను .తేది.12-12-2014 టెండర్ నోటీసు పై మూడు నెలల కొరకు , పిటిషనరు యొక్క రూ .15,30,090/-లకు ఒక ప్రతిపాదనను ప్రతివాది తీసుకొనెననుట , ప్రతివాది యొక్క కేసు.నియమిత టెండరు రేటు రూ.15,66,668/-లు కన్నా ప్రతిపాదిత రూ.15,30,090/-లు తక్కువ కనుక , ఏకైక వేలం పాటదారునితో వ్యవహారము కుదుర్చుకొనుటకు ఆమోదము తెల్పు అధికారులు ఉత్తర్వు నిచ్చెను .అదే కాంట్రాక్టుకు చెందిన వారు పైన టెండరులో విజయవంతమైన వేలం పాటదారు మిస్సెస్ కె .పద్మజ టెండర్ షరతులను పూర్తి చేసెను , లెసెన్సు ఫీజు , సెక్యూరిటీ డిపాజిట్ మొదలగునవి చెల్లించెను , మరియు తేది .01-01-2015 నుండి ఒప్పందమును ప్రారంభించమని కోరెను.అన్ని ప్రయోజనముల కొరకు , తేది.12-12-2014 గల టెండరు నోటీసు ఒక తాత్కాలిక

టెండరు, లేక డిపార్టుమెంట్ ద్వారా క్రమమైన టెండరు అంతిమ నిర్ణయం వరకు టెండరు అప్పగింత . రెగ్యులర్ టెండర్ ముగించబడినది , మరియు తేదీ .30.12.2014 నాటి ప్రారంభ లేఖ జారీ చేయబడినందున, ప్రతివాది 12.12.2014 నాటి టెండర్ నోటీసు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఇ.ఎమ్.డి. తిరిగి చెల్లింపు నిర్ణయ ప్రక్రియలో ఉందని చెప్పబడినది .ప్రతివాది యొక్క వైఖరిని బట్టి తేది .12-12-2014. నాటి టెండర్ నోటీసు కు సంబంధించి , పిటిషనరు యొక్క ఒకే ఒక్క ప్రతిపాదనను , ప్రతివాది తీసుకోనెను.పిటిషనరు యొక్క ప్రతిపాదన క్రమమైన టెండరు రేటు రూ .15,66,668/- కన్నా తక్కువగా ఉన్నది .అనుమతించు అధికారులు , పిటిషనరుతో ఒక సారి సంప్రదింపులకు ఉత్తర్వు నిచ్చెను.వాస్తవమునకు, పిటిషనరుతో సంప్రదింపులకు సందర్భము తలెత్తలేదు , ఎందుకనగా అత్యధిక వేలం పాట దారైన శ్రీమతి కె .పద్మజ టెండరు షరతులను పాటించెను , తేది.01-01-2015 నుండి ఒప్పందము మొదలు పెట్టుటకు అనుమతించబడినది .పిటిషనర్ కు కేటాయింపు లేఖను అప్పగించకపోవడానికి లేదా జారీ చేయకపోవటానికి గల కారణాలను ప్రతివాది సూచిస్తుంది.

పిటిషనరు యొక్క టెండరును స్వీకరించుట మరియు కేటాయింపు లెటరును పిటిషనరుకు జారీ చేయకపోవుట అనుకారణముపై , ఇంతకు ముందు గుర్తించినట్లుగా ఈ కోర్టు అధికార పరిధిని వేడుకొన్నది.ఈ వాదన వైరుధ్యముతో భాధించబడుతున్నదని కోర్టు యొక్క అభిప్రాయము న్యాయమైన వ్యవహారము, పారదర్శక పద్ధతి మరియు ఎటువంటి దాగిన కార్యాచరణము లేని విధంగా ఆహ్వానించిన టెండరు నోటీసును స్పందనగా ఆసక్తి గల వ్యక్తులు ప్రతిపాదించిన పోటీతో కూడిన టెండరు వేలం పాటలను మదింపు చేయు విషయంలో టెండరు ప్రక్రియలో పాల్గొన్న పిటిషనరు / పాటదారుడు సమానత్వ హక్కు తప్ప ఏ ఇతర హక్కు లేదు .అర్హత కల్గిన అధికారి ద్వారా , పాట యొక్క తుది అంగీకరణ సమాచారము ఇస్తే తప్ప , న్యాయస్థానము ద్వారా హక్కు అమలు పరచుటకొరకు అత్యధిక వేలం పాటదారుడు స్థిర పర్చుబడు హక్కును స్వీకరించలేదు.

యుపి. ఆవాస్ ఏవం వికాస్ పరిషద్ మరియు ఓం ప్రకాష్ శర్మ (1) మరియు మీటూర్ డెవలప్ మెంట్ అధారిటీ మరియు అసోసియేషన్ **ఆఫ్ మేనేజ్ మెంట్ స్టాడీస్ మరియు ఇంకొకరు** (2) **తీర్పులలో**[1] సుప్రీం కోర్టు **ద్వారా టెండరులో పాల్గొనిన వ్యక్తి యొక్క హక్కు మరియు నిబంధనలను**, **నిర్వహించిన వాటిని**[2] **సూచించబడినవి.**

ప్రస్తుత కేసులో, పిటిషనరుతో ఒకసారి సంప్రదింపుల నిర్వహణ కొరకు, అధికారులు తీసుకున్న నిర్ణయము, జరుగలేదు ఇంతకు ముందు గుర్తించినట్లు గానే, పిటిషనరుతో సంప్రదింపులు జరుపుటకు ముందు శ్రీమతి కె .పద్మజ టెండరు షరతులను పూర్తి చేసినది మరియు కాంట్రాక్టును తేది . 01-01-2015 నుండి అమలుతో మొదలు పెట్టుటకు అనుమతించబడినది .ప్రతివాది తేది .12-12-2014 టెండరు నోటీసును రద్దు చేసినట్లు క్లెయిమ్ చేసెను .ఎటువంటి ఉపశమనము ను అనుమతింపబడుటకు, వ్యాజ్యమును కూర్చుటలో పిటిషనరు విఫలమయ్యేను.

రిట్ పిటిషన్ తదనుగుణంగా కొట్టివేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు.

ఈ రిట్ పిటిషన్లో పెండింగ్ లో ఉన్న ఇతర పిటిషన్లు ఏదైనా ఉంటే అవి ముగించబడినవి.

***ఎస్.వి.భట్, న్యాయమూర్తి***

3 ఫిబ్రవరి, 2015

---

1[1]2013 (5)SCC 182

2[2]2009 (6)SCC 171